ప్రెస్ రిలీజ్. తేది 29.01.2021

పల్లె ప్రగతి పనులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. శుక్రవారం నాడు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో పల్లె ప్రగతి పనులను ఆయన పరిశీలించారు. పల్లె ప్రకృతి వనంలో కొన్ని మొక్కలు ఎండిపోవడం, నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వాచర్ ను నియమించకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని, మండల పంచాయతీ అధికారికి చార్జ్ మెమో ఇవ్వాలని, గ్రామ సర్పంచుకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 9 ,10 వ తరగతులకు విద్యా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రతి తరగతి గదిలో 20 మంది విద్యార్థులు ఉండేవిధంగా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజుకు సూచించారు. తరగతి గదులను పరిశీలించారు. ప్రారంభానికి సిద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చంద్రమోహన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు , అధికారులు పాల్గొన్నారు.

DPRO. ...Kamareddy.